



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 516 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 08- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

## ఉపాధిలో.. నారీశక్తి



**-పనిహాజరులో వారిదే పైచేయి**

**-ఉమ్మడి జిల్లాలో 8 లక్షల మందికిపైగా మహిళలకు జాబ్‌కార్డు**

మిర్యాలగూడ ఇంటి నాలుగు గోడల మధ్య నుంచి ఆమె బయటపడి కుటుంబ పోషణలో సగభాగమై శ్రమిస్తోంది. పురుషులతో సమానంగా అడుగులేస్తూ దొరికిన ప్రతీ అవకాశాన్ని వదలకుం డా దూసుకెళ్తోంది. సంక్షేమపథకాలే కాదు శ్రమైక జీవనంలో నూ ముందుంటోంది. అవకాశం ఏదైనా కావచ్చు.. అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధిలో ఆమె పాత్ర కచ్చితంగా కనిపిస్తోంది. ప్రతీ పల్లెలోనూ వలసల నివారణకు అమలులోకి తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులో నారీమణులుకీలక పాత్ర పోషిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ చూసినా వారి సం ఖ్యాబలమే ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లాకు మంజూరైన ఉపాధి నిధులను ఖర్చు చేయడంతో వచ్చే 15శాత మెటీరియల్ కాం పొనెంట్ నిధులు దక్కించుకునేందుకు వారు ఏటా చెమటోడ్చుతున్నారు.



## దక్షిణాదిపై కక్ష

**-ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిందని మోదీ ప్రతీకారం**

**-ప్రాతినిధ్యం తగ్గించేందుకు పునర్విభజన ఆయుధం**

**-అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?**

**-1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలి**

**-హిందీ జాతీయ భాష కాదు.. బలవంతంగా రుద్దొద్దు**

**-దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?**

**-గుజరాత్‌కు ప్రధాని బ్రాండ్ అంబాసిడర్ అయితే నేను**

**-తెలంగాణకు.. ఆయనది టెస్టు మ్యాచ్.. నాది టీ-20**

**-ప్రధానిగా మోదీని గౌరవిస్తా.. రాజకీయంగా విభేదిస్తా**

**-ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి**

**-ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం**

**-ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

న్యూఢిల్లీ, మార్చి 7 : లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## పోసాని కృష్ణమురళికి బెయిల్.



హైదరాబాద్: నటుడు పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరైంది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో కడప మొబైల్ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అలాగే పోసాని కస్టడీ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.




## మద్యం సేవించిన కానిస్టేబుళ్లు.సస్పెన్షన్

పెద్దవంగర పోలీస్ స్టేషన్ విశ్రాంతి గదిలో మద్యం సేవించిన ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు పడింది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ రాజారామ్, కానిస్టేబుల్ సుధాకర్ మద్యం సేవించిన ఫోటోలు గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి.

## ఇన్‌స్పైర్ రాష్ట్రస్థాయికి 50 మంది బీసీ గురుకుల విద్యార్థులు

**-అభినందించిన మంత్రి పొన్నం**

హైదరాబాద్, మార్చి7 : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఇన్‌స్పైర్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన 50 మంది బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అభినందించారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఈ 50 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవడం విశేషమని ఆయన పేర్కొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ లెక్క తేలిపోద్ది

**- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను చూసి ఎగిరెగిరి పడుతున్న బీజేపీ లెక్క రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తేలిపోద్దని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చెప్పారు. ఈ ఫలితాలతోనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు.



## ఫ్యూచర్ సిటీ మ్యాప్ ఇదీ

**-765 చ.కి.మీ విస్తీర్ణంలో నిర్మాణం..**

**పరిధిలో 7 మండలాలు.. 56 గ్రామాలు**

**-వీటితో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ.. సర్కారు నిర్ణయం**

హైదరాబాద్, మార్చి 7: ఫ్యూచర్ సిటీని 765.28 చ.కి.మీ విస్తీర్ణంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# ఉపాధిలో నారీశక్తి

## -పనిహాజరులో వారిదే పైచేయి
## -ఉమ్మడి జిల్లాలో 8 లక్షల మందికిపైగా మహిళలకు జాబ్‌కార్డు

మిర్యాలగూడ ఇంటి నాలుగు గోడల మధ్య నుంచి ఆమె బయటపడి కుటుంబ పోషణలో సగభాగమై శ్రమిస్తోంది. పురుషులతో సమానంగా అడుగులేస్తూ దొరికిన ప్రతీ అవకాశాన్ని వదలకుం డా దూసుకెళ్తోంది. సంక్షేమపథకాలే కాదు శ్రమైక జీవనంలో నూ ముందుంటోంది. అవకాశం ఏదైనా కావచ్చు.. అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధిలో ఆమె పాత్ర కచ్చితంగా కనిపిస్తోంది. ప్రతీ పల్లెలోనూ వలసల నివారణకు అమలులోకి తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులో నారీమణులుకీలక పాత్ర పోషిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ చూసినా వారి సం ఖ్యాబలమే ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లాకు మంజూరైన ఉపాధి నిధులను ఖర్చు చేయడంతో వచ్చే 15శాత మెటీరియల్ కాం పొనెంట్ నిధులు దక్కించుకునేందుకు వారు ఏటా చెమటోడ్చుతున్నారు. ఫలితంగా ప్రతీ మండలానికి ఏటా కనీసం కోటి రూపాయల ఈజీఎస్ నిధులు మంజూరై పల్లె అభివృద్ధికి ఖర్చవుతున్నాయి.ఉపాధిహామీ పథకం వినియోగంలో నారీమణులు తమ శక్తి యుక్తులను ప్రదర్శించి పరోక్షం గా గ్రామాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పురుషులకంటే మహిళలు ఉపాధిహామీ పథకాన్ని అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో జరిగే ప్రతీ పనికి హాజరై అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ఏటా వేసవి సీజన్‌లో జరిగే పనులకు హాజరయ్యేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతున్నట్లు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస) గణాంకాలు చెబుతున్నాయి.

### ఉమ్మడి జిల్లాలో రూ.422కోట్ల నిధులు

గ్రామీణ ప్రాంతంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధిహామీ పథకం వర్తింపజేపేందుకు అధికారయంత్రాంగం కృషిచేస్తోంది. 2024- 25ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో రూ.422 కోట్ల నిధులను ఇప్పటికే కూలీల వేతనాల కోసం ఖర్చుచేశారు.నల్లగొండ జిల్లాలో 3,59, 768 జాబ్‌కార్డుల్లో 7,64,390 మంది కూ లీలు ఉన్నారు. 2024-25 సంవత్సరం లో ప్రతీ కుటుంబానికి 100రోజుల పని కల్పించేందుకు 82,22,218 పనిదినాలు మంజూరుకాగా, 63,8 8,894 పనిదినాలు పూర్తిచేసి రూ.193 కోట్ల నిధుల వినియోగం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 2,62,632 కుటుంబాలకు జాబ్‌కార్డులు, 5,70, 256మంది కూలీలు ఉండగా, 65,17,562 పనిదినాలకు 51,12,894 పనిదినాలు ఉపయోగించి రూ.154కోట్ల నిధులు సద్వినియోగం చేసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 1,43,220 కుటుంబాలకు జాబ్‌కార్డు, 2,85, 316మంది కూలీలు ఉండగా, 24,87,832 పనిదినాలను వినియోగించుకోగా రూ.75కోట్ల నిధులు ఖర్చుచేశారు. దీంతో ఉమ్మడి జిల్లాకు మెటీరియ ల్ కాంపొనెంట్ ఫండ్‌కింద 15శాతం




ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి ప్రాతిపదికన మండలాల వారీగా ఆయా నిధులను వెచ్చించి ఈ నెలాఖరునాటికి ఖర్చు చేసేందుకు అధికారులు కృషిచేస్తున్నారు.

### మహిళా కూలీలే అధికం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,65,620 కుటుంబాలకు ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండగా, 15,98,127 మంది కూలీలు నమోదై ఉన్నారు. వీరిలో 7,91,620 మంది పురుషులుండగా, 8,06,507 మంది మహిళా కూలీలు ఉన్నారు. అయితే ఉపాధి హామీ పథకం పనులు ప్రధానంగా ఏప్రిల్ మాసం నుంచి ముమ్మరంగా సాగుతాయి. దీంతో ప్రతీ రోజు సగటున 3.74లక్షల మంది కూలీలు పనులకు హాజరవుతుంటారని అధికారులు చెబుతున్నారు. అందుల్లో 70శాతం మంది మహిళా కూలీలే పని ప్రదేశాలకు వస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరంతా కష్టపడడంతో దినసరి వేతనాల కింద ఉపాధి నిధుల ఖర్చు జరిగితే గ్రామాభివృద్ధికోసం 15శాతం ఉపాధిహామీ నిధులు మంజూరై సీసీరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం పక్కాభవనం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ వంటి అభివృద్ధి పనులు చక్కబడుతున్నాయి. అయితే ఉపాధి హామీపథకాన్ని వినియోగించడంలో మహిళా కూలీలు ముందుండడంతో ఈ నిధుల మంజూరు సాధ్యపడుతుండగా, గ్రామాభివృద్ధిలో నారీమణులపాత్ర పరోక్షంగా కనిపిస్తోంది.

### రూ.92కోట్ల నిధులొచ్చాయితి: శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీవో, నల్లగొండ

మెటీరియల్ కాంపొనెంట్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.92కోట్ల ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. ఉపాధిహామీ పథకం కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మంజూరైన లేబర్ బడ్జెట్‌ను 82శాతానికి పూర్తిచేయడం జరిగింది. కూలీల వేతనాల చెల్లింపు కింద ఖర్చుచేసిన నిధుల ఆధారంగా మెటీరియల్ కాంపొనెంట్ కింద 15శాతం నిధులు గ్రామాభివృద్ధికి కేటాయించడం జరుగుతోంది. ఈ వార్షిక సంవత్సరంలో ఖర్చుచేసిన ఉపాధి నిధుల ఆధారంగా రూ.32.59కోట్ల ని?ధులు ఖర్చుచేయాల్సి ఉంది. మండలానికి సగటున రూ.కోటి వరకు అభివృద్ధి నిధులు మంజూరు కాగా, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఖర్చుచేస్తున్నాం.

# దక్షిణాదిపై కక్ష

## -ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిందని మోదీ ప్రతీకారం
## -ప్రాతినిధ్యం తగ్గించేందుకు పునర్విభజన ఆయుధం
## -అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?
## -1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలి
## -హిందీ జాతీయ భాష కాదు.. బలవంతంగా రుద్దొద్దు
## -దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?
## -గుజరాత్‌కు ప్రధాని బ్రాండ్ అంబాసిడర్ అయితే నేను
## -తెలంగాణకు.. ఆయనది టెస్టు మ్యాచ్.. నాది టీ-20
## -ప్రధానిగా మోదీని గౌరవిస్తా.. రాజకీయంగా విభేదిస్తా
## -ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి
## -ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం
## -ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 7 : లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. ప్రభుత్వపరమైన నిర్ణయాన్ని అధికారులపై ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చర్చించాలని డిమాండ్ చేశారు. కుటుంబ నియంత్రణ విధానానికి ముందు 1971 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారుగా అని ప్రశ్నించగా.. "30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి" అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఏ భాషనైనా నేర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. "హిందీ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాలీ భాషలు మాట్లాడే వారున్నారు. మరి, తెలుగుకు ఎంతమేర ప్రాధాన్యం ఇస్తున్నారు? సివిల్స్ పరీక్షల్లో తెలుగు ఎందుకు లేదు!?" అని ప్రశ్నించారు.

### ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు 'నైస్'

సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించి, వారిని బలహీనపరిచి ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యార్థి, యువజన, మహిళ తదితర సంఘాలు కాంగ్రెసకు




అనుబంధ సంస్థలైతే.. ఈడీ, సీబీఐ, ఐటీలు బీజేపీకి అనుబంధ సంస్థలని ఎద్దేవా చేశారు. నార్కోటిక్స్, ఐటీ, సీబీఐ, ఈడీ సంస్థలను రేవంత్ రెడ్డి 'నైస్'గా అభివర్ణించారు. ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు నైస్‌ను ప్రయోగిస్తున్నారని అన్నారు.

### మోదీది టెస్టు మ్యాచ్.. నాది 20-20

ప్రధాని మోదీది టెస్టు మ్యాచ్ అని, తనది 20 - 20 మ్యాచ్ అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "గుజరాత్ నమూనాకు కాలం చెల్లింది. ఇప్పుడిక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం. తెలంగాణ నమూనా ముందు గుజరాత్ నమూనా ఎందుకూ పనికి రాదు. గుజరాత్‌కు మోదీ బ్రాండ్ అంబాసిడర్ అయితే, తెలంగాణకు నేనే బ్రాండ్ అంబాసిడర్" అని అన్నారు. గిఫ్ట్ సిటీ పేరుతో కేవలం గుజరాత్‌నే అభివృద్ధి చేయాలని మోదీ అనుకుంటున్నారని, అక్కడ కల్పించిన రాయితీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. అన్ని పెట్టుబడులు గుజరాత్‌కే తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు అహ్మదాబాద్‌లో ఎక్కడున్నాయని నిలదీశారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ప్రారంభించామని, అది ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి పలానా వ్యక్తి కారణమంటే తాను అంగీకరించబోనని, బ్రిటిష్ వారు, కులీ కుతుబ్ షా, నిజాం నుంచి మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ఇలా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీయే రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు ఓబీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని తాము భావిస్తున్నామని తెలిపారు. వాళ్ల డిమాండ్ సరైనప్పుడు ఇవ్వడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ప్రతి మత విశ్వాసాన్ని తాము గౌరవిస్తున్నామని, తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నామని ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. "దేశ ప్రధానిగా మోదీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తా. తెలంగాణకు సీఎంగా రాష్ట్రానికి కావాల్సినవి డిమాండ్ చేస్తా. అది నా హక్కు.. బాధ్యత. కాంగ్రెస్ ప్రతినిధిగా బీజేపీతో రాజకీయంగా విభేదిస్తా" అని అన్నారు. మోదీకి, తనకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, మోదీని వ్యక్తిగా కాకుండా విధానపరంగానే తాను వ్యతిరేకిస్తున్నానని వివరించారు.

### ఉచితాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి

కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ69 వేల కోట్లు మాత్రమే అప్పు ఉండేదని, పదేళ్లలో రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అయినా, ప్రజలకు ఇచ్చిన హామీలను తాము నెరవేరుస్తున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.21 వేల కోట్లు రైతులకు అందించామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ లెక్క తేలిపోద్ది


## - ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను చూసి ఎగిరెగిరి పడుతున్న బీజేపీ లెక్క రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తేలిపోద్దని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చెప్పారు. ఈ ఫలితాలతోనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా పదేండ్లుగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాకుండా కిషన్‌రెడ్డి, బండి సంజరులు అడ్డుపడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి నిధులు రాకుండా వారు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఎనిమిది స్థానాలను దక్కించుకుందని గుర్తు చేశారు. అంత మాత్రనా బీజేపీ అధికారంలోకి వచ్చిందా?తెలంగాణలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ 103 సీట్లలో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. 2023లో 68 స్థానాల్లో పార్టీకి డిపాజిట్ రాలేదన్నారు. బీఆర్ఎస్ నేతల కేసులను కాపాడుతూ ఆ పార్టీ లబ్ది పొందుతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం వల్లే ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కమలం పార్టీ గెలుచుకుందని విమర్శించారు. బీజేపీ ఎంపీలు ఏనాడూ తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి మాట్లాడలేదన్నారు. పబ్లిసిటీ కోసం లిక్కర్ డాన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

# ఫ్యూచర్ సిటీ మ్యాప్ ఇదీ

## -765 చ.కి.మీ విస్తీర్ణంలో నిర్మాణం.. పరిధిలో 7 మండలాలు.. 56 గ్రామాలు
## -వీటితో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ.. సర్కారు నిర్ణయం




హైదరాబాద్, మార్చి 7: ఫ్యూచర్ సిటీని 765.28 చ.కి.మీ విస్తీర్ణంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహేశ్వరం, ఆమనగల్, కడ్తాల్, కందుకూరు, ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాలు ఫ్యూచర్ సిటీ పరిధిలోకి రానున్నాయి. ఈ 7 మండలాల్లోని 56 గ్రామాలతో ఫ్యూచర్‌సిటీ డెవపల్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) ఏర్పాటు కానుంది. ఆమనగల్లులో 2 గ్రామాలు, మహేశ్వరం నుంచి 2 గ్రామాలు, మంచాల నుంచి 3 గ్రామాలు, ఇబ్రహీంపట్నంలో 8 గ్రామాలు, కడ్తాల్లోని 6 గ్రామాలు, యాచారం నుంచి 17 గ్రామాలు, కందుకూరు నుంచి 18 గ్రామాలు క్యాబినెట్ ఆమోదంతో ఇకపై ఫ్యూచర్ సిటీ పరిధిలోకి రానున్నాయి. ఇక ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కమిషనర్‌గా ఓ ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నియమించనుంది.ఇందుకుగాను ఐఏఎస్ అధికారులు కే శశాంక, ఎస్.హరీశ్, బీ గోపి పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఎఫ్‌సీడీను ఏర్పాటు చేస్తూ మంత్రివర్గ సమావేశం ఇటీవలే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. కాగా కాగా ఎఫ్‌డీసీఏ కోసం కొత్తగా 90 పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో 34 రెగ్యులర్ పోస్టులు కాగా, మిగిలిన 56 పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తారు. ఇక.. శాసనసభ సమావేశాలు ఈనెల 12 నుంచి జరగనున్నాయి. ఈ మేరకు గవర్నర్ ఆమోదంతో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

# ఇన్‌స్పైర్ రాష్ట్రస్థాయికి 50 మంది బీసీ గురుకుల విద్యార్థులు

## -అభినందించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, మార్చి7 : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ఇన్‌స్పైర్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన 50 మంది బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం అభినందించారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఈ 50 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికవడం విశేషమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థుల బ్యాంక్ ఖాతాలో రూ.10వేల నగదు జమవుతాయని, దీంతో వారి ఆలోచన మేరకు ప్రాజెక్ట్‌ను రూపొందించుకుని ప్రదర్శనలో ఉంచాలని ఆయన పేర్కొన్నారు.

# మద్యం సేవించిన కానిస్టేబుళ్లు.. సస్పెన్షన్




సస్పెన్షన్ వేటు పడింది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ రాజారామ్, కానిస్టేబుల్ సుధాకర్ మద్యం సేవించిన ఫోటోలు గురువారం సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ విచారణ చేపట్టి, నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

# ఉమ్మడి పెబ్బేరు మండలం లో అభివృద్ధి పనులను పరిశీలించిన సిపిఎం బృందం



**అక్షర విజేత పెబ్బేర్**

పెబ్బేర్ మండలములో సీపీఎం జిల్లా పార్టీ బృందం కొల్లాపూర్ నుండి పెబ్బేర్ వెళ్లే రహదారి శేరుపల్లి వాగు బిడ్జి నిర్మాణము పనులు గత మూడు సంవత్సరాలనుండి నత్త నడకన కొనసాగుతున్న వైనం గురించి సీపీఎం బృందం పరిశీలించి త్రివ్ర నీరసనను తెలియజేసింది అదేవిధముగా వెంకటాపురం శేర్పల్లి మధ్యలో బిడ్జి నిర్మాణం కూడా సత్వరమే పూర్తి చెయ్యాలని కోరింది పాతపల్లి నుండి బన్యాధిపురం సుగుర్ మధ్యలో వాగు బిడ్జి ని మధ్యలో నే వదిలినారు అట్టి పనులు పూర్తి చేసి రాకపోకలు కొనసాగించాలని సిపిఐ ఎం పార్టీ డిమాండ్ చేసింది . నాసిరకం పనులు ఎల్లకాలం ఉండవని తాగుజగ్రత్తలు ఉన్నతధికారుల పరిశీలనలో బిడ్జి నిర్మాణం వచ్చే వర్షాకాలనికి ముందే పూర్తి అవ్వాలని లేకుంటే మళ్ళీ వరదలు వస్తే చేసిందాల్లా కొట్టుకపోతె అడుగు భాగం దెబ్బతింటే ఎక్కువ కాలం బిడ్జి ఉండదని ఎందుకు మూడు సంవత్సరాలనుండి నత్తనడకన కొనసాగుతుంది అధికారులు వివరణ ఇవ్వాలని బిడ్జి వెంటనే పూర్తి చెయ్యాలని ఆలా చెయ్యకపోతే కలెక్టరుకుకి మేమారండం ఇచ్చి ఈ ప్రాంత వాసులను సమీకరించి ఉద్యమాలు చేస్తానని సిపిఐ ఎం,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యండి జబ్బార్ అన్నారు ఇట్టి కార్యక్రమములో సిపిఐ ఎం పెబ్బేర్ మండల కార్యదర్శి యండి పెద్ద ఖాజా మరియు రైతు సంఘం జిల్లా నాయకులు ఆర్ భాస్కర్.మోటార్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుపాన్ ఉషన్. రామకృష్ణ. మోటార్ యూనియన్ మండల నాయకులు మన్యం తదితరులు నేడు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలి

**-తక్షణమే డిగ్రీ విద్యార్థులకు పరీక్ష ఫలితాలను విడుదల చేయాలి.**

**-పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్**





**అక్షర విజేత ఖమ్మం:**

ఈ సందర్భంగా పిడిఎసు యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను మానసికంగా ఒత్తిడి గురి చేస్తూ ఉన్న పరిస్థితి కనపడతా ఉంది. వివిధ రకాల ఫీజులు బకాయిలు చెల్లించలేదని కాకతీయ విశ్వవిద్యాలయం లోని 112 ప్రైవేట్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పరీక్ష ఫలితాలు నిలిపివేసింది. ఫీజులు చెల్లించేంతవరకు ఫలితాలను వెల్లడించబోమని తేల్చి చెప్పిన పరిస్థితి కాకతీయ యూనివర్సిటీ వాళ్ళు ఉన్నారు. దాదాపు ఆదిలాబాద్ ఖమ్మం వరంగల్ జిల్లాలకు చెందిన 80 వేల మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు అన్నారు కనీసం వచ్చే అసెంబ్లీబడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయకపోతే అసెంబ్లీని అడ్డుకుంటామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పండితాపురంలో నేటి నుండి జాతరకు ముస్తాబైన శివాలయం

**1-మేకలమల్లిబాబు యాదవ్,**

**ధనియాకుల హను మంతరావు**



**అక్షర విజేత కామేపల్లి:**

కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో జరిగే శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా జాతర కార్యక్రమం నాలుగు రోజులపాటు ఘనంగా జరుగుతుందని గ్రామ పెద్దలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు తెలిపారు. శివాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా పెద్దలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి తర్వాత తొమ్మిది రోజులకు పండితాపురం గ్రామంలో అనాది నుండి శివాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ%శీ% నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడలి తీర్థాల జాతర తర్వాత అతిపెద్ద జాతర గ్రామంలో జరుగుతుందని, ఈ జాతరలో దాదాపు నాలుగైదు జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది భక్తులు పాల్గొంటారని, సాంస్కృతిక కార్యక్రమాలతో , ఊరేగింపు కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించబడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి సుగంధం రామలి%శీ%గేశ్వరశర్మ,, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ అంబటిపూడి వెంకటయ్య, మేకల మల్లికార్జునరావు, కొమ్మిని శ్రీనివాసరావు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, పసుమర్తి సత్యం, అంబడిపూడి శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్ శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడి పల్లి సైదులు దొడ్ల మల్లేష్ దండగల దేవేంద్ర అయితన బోయిన సత్యం భానోత్ భీముడు, బత్తుల వీరబాబు, బత్తుల నాగరాజు చల్ల మల్లయ్య మొగిలి శ్రీను, బోడ శ్రీను, శబరి నాథ్, దొడ్ల నాగేశ్వరరావు, జలగం శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ









**- ప్రచురణార్థం**

**-60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ**

**-మంత్రి పొంగలిటి శ్రీనివాస రెడ్డి**

**అక్షర విజేత ఖమ్మం :**

6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వావలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్ధిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ఫ్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయోలా గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలి





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

సూర్యాపేట రూరల్ : జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండ సమీపంలో ఉన్న లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ ఫాథర్ లూయి దాస్, ప్రిన్సిపల్ ఫాదర్ సునీల్ లు కోరారు. శుక్రవారం కమిటీ సభ్యులతో పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1975 - 2025 పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరుకానున్నట్లు చెప్పారు. వ్యాపారాలు ఉద్యోగాల్లో విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సైతం జూబ్లీ వేడుకల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. దాదాపు 3,000 మంది పూర్వ విద్యార్థులు హాజరవుతున్నారని ఆ మేరకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సమావేశంలో కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్, అడ్వైజరి కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, దేవరశెట్టి జనార్దన్,రాచర్ల కమలాకర్, వజ్రయ్య, పూర్వ విద్యార్థులు సైధి రెడ్డి, మద్ది శ్రీనివాస్ యాదవ్, బూర శేఖర్, శ్రీధర్, ఆనంద్, వెంకటరెడ్డి, సైదులు తదితరున్నారు.

# పర్మినెంట్ అసిస్టెంట్ లేబర్ అధికారి లేక అవస్థలు

**-పెండింగ్లో మ్యారేజ్ గిఫ్ట్. బిల్డింగ్ కార్మికుల సహజ మరణం ఇన్సూరెన్స్ రెన్యువల్ లు చాలా ఫైలు పెండింగ్లో.**

**-ఇన్చార్జి తో విసుగెత్తుతున్న లేబర్ కార్మికులు**

**-నెలరోజులైనా అందుబాటులో ఉండని ఇన్చార్జి ఏ ఎల్ ఓ**

**-లేబర్ కార్మికులకు తప్పని ఇబ్బందులు.**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో ఇంచార్జ్ ఏ ఎల్ ఓ అందుబాటు లేక మ్యారేజ్ గిఫ్ట్. ఇన్సూరెన్స్ సహజ మరణం బిల్డింగ్ వర్కర్ల రెన్యువల్ లు చాలా ఫైల్ పెండింగ్ ఉండిపోవడంతో కార్మికులకు ఇక్కట్లు తప్పడం లేదు. వనపర్తి లేబర్ కార్యాలయంలో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న. గద్వాల జిల్లాకు పర్మనెంట్ ఏ ఎం ఓ విధులు నిర్వహిస్తున్నారు నెలరోజులైనా వనపర్తి జిల్లా లేబర్ కార్యాలయానికి ఇన్చార్జి ఏ ఎల్ ఓ రాకపోవడంతో వనపర్తి జిల్లా కేంద్రానికి వచ్చే వివిధ మండలాల కార్మికుల సమస్యలు ఇబ్బందులు చివరి ఇబ్బందులకు గురవుతున్నారు కార్యాలయంలో ముడుపులిస్తేనే లేబర్ కార్మికుల పనులు జరుగుతాయని తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ లేబర్ కార్మికుల కష్టాలు ఎవరికి పట్టకపోవడంతో సమయపాలన లేని ఇన్చార్జి ఏ ఎల్ ఓ మామూలు కు అలవాటు పడిన అధికారులతో లేబర్ కార్మికులు విసుగెత్తిపోతున్నారు. జిల్లా అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో పర్మినెంట్ అధికారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇన్చార్జి ఏ ఎల్ ఓ ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నది. వనపర్తి నూతన జిల్లాగా ఏర్పడిన దగ్గర నుంచి పర్మనెంట్ లేబర్ అధికారి లేకపోవడంతో లేబర్ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు.



**పర్మనెంట్ లేబర్ అధికారిని నియమించాలి.**




వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు అజయ్. వనపర్తి అసిస్టెంట్ లేబర్ అధికారి నెలరోజులుగా ఆఫీసుకు రాకపోవడంతో వందల కొద్ది ఫైల్ పెండింగ్లో ఉన్నాయని ఇన్చార్జ్ ఏ ఏ లు అందుబాటులో లేకపోవడంతో కార్మికుల సమస్య ఎవరికీ చెప్పుకోవాలని తెలియక కార్మికులు గంజర గోల పరిస్థితిలో ఉన్నారని ఆవేదన చేశారు వివిధ క్లెయిమ్స్ రెన్యువల్స్ కొత్త రిజిస్ట్రేషన్లు సంబంధించిన లబ్ధిదారులు రోజుల తరబడి లేబర్ కార్యాలయానికి తిరుగుతున్న పూర్తి కాకపోవడంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి శుక్రవారం అందుబాటులో ఉంటారని అధికారులు చెప్తున్నా. చాలా రోజుల నుంచి ఇంచార్జి ఏ ఎల్ ఓ అందుబాటులో లేరని ఏ ఎల్ ఓ కు ఫోన్ లో సంప్రదించిన కార్మికులతో దురుసుగా మాట్లాడుతున్నారని కార్మికుల పట్ల ఏ ఎల్ ఓ అసహనం వ్యక్తం చేస్తున్న తెలియజేశారు అందుకే తక్షణమే వనపర్తి అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో పర్మనెంట్ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు

# ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీ

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31 లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే 25 శాతం రాయితీ వస్తుందని కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య శుక్రవారం అన్నారు. ఆగస్టు 2020కి ముందు అనుమతి లేని లేఅవుట్లు ఈనెల 31 లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే వారికి కూడా ఈ రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.



అక్షర విజేత

08 శనివారం మార్చి, 2025

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**- మాజీ ఎంపీ నామ**

**అక్షర విజేత ఖమ్మం :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నామ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేసారని షీ టీమ్స్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు.



స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మహిళా వ్యాపార వృద్ధికి వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలిపారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, రాజకీయాలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగసమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,



మహిళలపై అణచివేత, వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు మరింతగా ముందుకు రావాలన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాదిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ప్రాణ ప్రతిష్టకు హాజరైన కందాళ ఉపేందర్ రెడ్డి..



**అక్షర విజేత కూసుమంచి**

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం, జుజ్జులరావుపేట గ్రామం నందు శ్రీ సీతారామాంజనేయ ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.. ఈ కార్యక్రమంలో కూసుమంచి, రూరల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు , మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# బోనాల వేడుకకు హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి







**-డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని తో కలిసి ఆధ్యాత్మిక వేడుకకు హాజరు**

**అక్షర విజేత చింతకాని :**

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పొద్దుటూరులో బోనాల వేడుకకు హాజరయ్యారు. బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మవారి పున:ప్రతిష్ఠ సందర్భంగా.. ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని తో కలిసి.. నాభి శిల వద్ద, యాగశాలలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులంతా పాడిపంటలతో, యురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కూరపాటి కిషోర్, కానుగుల రాధాకృష్ణ, గుడిపూడి రజినీకాంత్, కిలారు మనోహర్, కన్నెబోయిన సీతారాములు, మేడా వెంకట్రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ.

**- మక్కపల్లి రామకృష్ణ యాదవ్ కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కందాళ ఉపేందర్ రెడ్డి..**



**అక్షర విజేత కూసుమంచి**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ కూసుమంచి మండల కేంద్రమైన మాజీ శివాలయం గుడి డైరెక్టర్ మక్కపల్లి రామకృష్ణ కుమారుడు వినయ్– త్రివేణి దంపతులను లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కూసుమంచి,రూరల్, నేలకొండపల్లి మండలాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ





**అక్షర విజేత ఖమ్మం :**

మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు టిఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా.బి.రాంబాబు మరియు నర్సింగ్ సూపరిండెంట్ ఇందిర, పార్వతి, హెడ్ నర్స్ వెంకటరమణ, ఫార్మసి సూపర్ వైజర్ పద్మ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్ నఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వి. సుబ్బమ్మ టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ లలిత కుమారి, జాయింట్ సెక్రటరీ భూస చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యురాలు నెల్లూరి విజయ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, ఖమ్మం నగర శాఖ వైస్ ప్రెసిడెంట్ నెల్లూరి రవికుమార్, కార్యవర్గ సభ్యులు శ్రావణి, ప్రవీణ్, రవికుమార్, ముఖిత్, జొన్నలగడ్డ మన్మధరావు, ఈ.విజయకుమార్ మహిళా విభాగం నర్సింగ్ ఆఫీసర్స్ సుజాత, వసుమతి, జోష్న, శ్రావణి, విజయ, కళ్యాణి, రాజేశ్వరి, రమాదేవి, ధనమ్మ, మెహరున్నీసా, వసంత, స్వప్న, దివ్య, ఉమా మహేశ్వరి, శివాని, స్వాతి, హిమబిందు, సరిత డీటీసీవు సిబ్బంది ఇందిర, కమల వింధ్య, కవిత, కృష్ణవేణి, పద్మ మొదలగువారు పాల్గొన్నారు. తదుపరి మహిళా విభాగం కార్యవర్గం లోని అన్ని డిపార్ట్మెంట్లోని మహిళా ఉద్యోగులను కలిసి పోస్టర్, పాంప్లెట్లు అందజేసి మార్చి 8న ఉదయం 10.00 గంటల నుండి టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అందరూ హాజరు కావలసిందిగా ఆహ్వానించడం జరిగినది.

## నాగండ్ల భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కందాళ..



**అక్షర విజేత కుసుమంచి**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జుజర్ల పేట గ్రామం ఇటీవల కాలంలో నాగండ్ల భద్రయ్య సతీమణి శ్యామలమ్మ వారి కుమారులు నాగండ్ల ప్రభాకర్ రావు, వెంకన్నల కుటుంబసభ్యులను పరామర్శించి వారిని మనోధైర్యాన్ని కల్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో కూసుమంచి, రూరల్, నెలకొండపల్లి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు , మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బర్**

**అక్షర విజేత వీపనగండ్ల:**

సిపిఎం గోపాల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గోపాల్ దీన్నే గ్రామంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రిలే నిరాహార దీక్షలను గోపాల్ దిన్నె గ్రామంలో బస్టాండ్ దగ్గర సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.జబ్బర్ పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పడం జరిగింది.ఇప్పటివరకు 20 శాతం మాత్రమే బోనస్ డబ్బులు వేయడం జరిగింది.ఇంకా 80 శాతం రైతులకు బోనస్ ఇవ్వకపోవడం వల్ల ఆందోళన గురవుతున్నారు.వెంటనే బోనస్ వెయ్యాలి. ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు, రైతు భరోసా మూడో ఎకరాల వరకు వేశామని చెపుతున్నారు కానీ, ఇంకా 25 శాతంపైగా రైతులకు రైతు భరోసా మూడే ఎకరాల్లోకి ఉన్నవారికి కూడా రాలేదన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా అమలు చేయాలన్నారు. గోపాల్ దిన్నకు లింకుగా ఉన్న గ్రామాలకు బీటీ రోడ్లు వేయాలన్నారు.గ్రామానికి ఒకే బస్సు వస్తుంది ఇంకా అదనంగా రెండు బస్సులు వేసి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 357



సర్వేనెంబర్ లో గ్రామానికి చెందిన దళిత, బిసి వారికి భూమి చూపించి, పట్టాలు ఇవ్వాలన్నారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,పింఛన్లు,ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్ద కాజా,మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి,వెంకటయ్య,నిరంజన్,భాస్కర్,చంద్రయ్య,రాముడు,కురుమయ్య,కృష్ణయ్య,శ్రీనివాసులు,మౌలాలి, వెంకటేష్,నాగన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమిషన్ను ఏర్పాటు చేయాలి కబీర్, ప్రవీణ్





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

రాష్ట్ర సమాచార కమిషన్ను ప్రభుత్వం త్వరగా ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం -2005 %ఙాూఖీ% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ కబీర్, వంగారి ప్రవీణ్లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రోజున కాగజ్ నగర్ లో నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. రాష్ట్ర సమాచార కమిషన్ పదవికాలం ముగిసి రెండు సంవత్సరాలు అవుతుందని.. కమిషన్ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



గురునానక్ ఇన్‌స్టిట్యూషన్స్, యూనివర్సిటీలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ డీసీపీ సునీతా రెడ్డి హాజరై మహిళల సాధికారిత, సమాజంలో వారి పాత్ర గురించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా గురునానక్ యూనివర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్.ఎస్. సైనీ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను హైలైట్ చేస్తూ విలువైన సందేశాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజ కుమారి, డాక్టర్ షీతల్ కుంద్రా, డాక్టర్ గీతా త్రిపాఠి, డాక్టర్ రేణుక బి.వై, ప్రొఫెసర్ విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, డాక్టర్ కె. వెంకటరావు పాల్గొని మహిళల సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, అధ్యాపకులు, విశ్వవిద్యాలయ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహత్తరమైన సందర్భాన్ని ఘనంగా నిర్వహించారు.



# నాగపురి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



అక్షర విజేత చేర్యాల

చేర్యాల మండలం నాగపురి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు, జిల్లా విద్యాధికారిగా ఘూర్విక, మండల విద్యాధికారిగా వరుణ్ సందేశ్, ప్రధానోపాధ్యాయులుగా మిధున, ఉపాధ్యాయులుగా సౌమ్య, లాస్య, అక్షిత, విన్యశ్రీ, అమూల్య, అక్షర, నాగశ్రీ, చరణ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లికార్జున రెడ్డి ఉపాధ్యాయులు భవాని, బాల్ రెడ్డి, సంపత్, శ్వేత పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు.

# పారిశుద్ధ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలి.. కోటేశ్వరరావు



అక్షర విజేత ఎర్రుపాలెం:

పారిశుద్ధ కార్మికుల వేతనాలను చెల్లించకుండా పెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ మొండి వైఖరికి నిరసిస్తూ మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం ముందు పారిశుద్ధ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. వారికి మద్దతుగా బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావువారికి సంఘీభావం తెలుపుతూ పారిశుద్ధ కార్యంకులను నిర్లక్ష్యం చేస్తే గ్రామాల్లో పారిశుద్ధం పడకేస్తుందని, వెంటనే వారి జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో శుద్ధి చేయకుండా కార్మికులు ధర్నాల్లో పాల్గొంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అరకొర జీతాలతో కుటుంబాలను నెట్టుకోస్తున్న వారి సమస్యలు పరిష్కరించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు

గ్రామాల్లో కీలకపాత్ర పోషిస్తున్న గ్రామ సేవకులను తక్షణమే జీతాలను విడుదల చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మిరియాల నాగేశ్వరావు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలు ఎంతో కీలకం

**-పరీక్షల సమయంలోఒత్తిడికి లోను కాకుండా ఉండాలి**

**-విద్యార్థులు 10 జీపీఏ సాధించాలి ఎంఈఓ బచ్చలి సత్తయ్య**

అక్షర విజేత కొండపాక



విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు కీలకమని వాటిలో ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రణాళిక బద్ధంగా చదవాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య సూచించారు. మండలంలోని లకుడారం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పలు సూచనలు చేశారు. వచ్చే 13 రోజుల్లో పరీక్షలు జరగనున్నాయని పరీక్షలకు సబ్జెక్టుల వారీగా ప్రణాళిక అబద్ధంగా చదువుకోవాలన్నారు. ఎలాంటి ఒత్తిడికి తడబాటుకు గురికాకుండా చదివి పరీక్షలను రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు.





# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన



**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణి పూర్తి**

**-మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం.**

అక్షర విజేత కూసుమంచి:

అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా తులం బంగారం కొద్దిగా సమయం పడుతుందని, అభివృద్ధి, సంక్షేమం సమ







ప్రాధాన్యత కల్పిస్తు పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ, రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో దేవుని దయతో ఇచ్చిన ప్రతి హామీ ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సదస్సు







**-అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించాలి.**

**- ప్రముఖ వైద్యురాలు యలమంచిలి నాగమణి.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం: అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించబడాలని ప్రముఖ వైద్యురాలు ఎలమంచిలి నాగమణి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు వారి వారి రంగాల్లో ఏ స్థాయిలో కూడా తమ హక్కులను కోల్పోవద్దని, పరిస్థితులు అధిగమించేలా ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆడపిల్లలు, మహిళలపై జరిగే దురాచారాలు, గృహ హింస, లైంగిక వేధింపులు, అకృత్యాలపట్ల ఐక్యంగా పోరాడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అణచివేత పెరిగిపోయిందని, వారి హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలో మనువాదాన్ని చొప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నయా



ఫాసిస్ట్ విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, మాచర్ల భారతి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, పి రమ్య, నాయకులు షేక్ బేగం, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
08 శనివారం మార్చి, 2025

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## -ఆర్డీవో వేణుమాధవరావు పి శ్యాంసుందర్ రెడ్డి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్డీవో ఆర్ వై వేణు మాధవరావు మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, , సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తెలంగాణ తొలి నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు మహిళా రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలిపారు. మహిళా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగసమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలపై అణచివేత, వివక్ష రహిత సమాజ నిర్మాణం






కోసం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు మరింతగా ముందుకు రావాలన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాదిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆర్డీవో ఆర్ వై వేణు మాధవరావు ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి తిరుమలగిరి ఎమ్మార్వో బి వీరప్రసాద్ డిటి రుక్ముద్దీన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని అని తెలిపారు

# కృష్ణవేణి హై స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది



అక్షర విజేత పెబ్బేర్

కృష్ణవేణి హై స్కూల్ పెబ్బేరు నందు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం రాఘవేందర్ గౌడ్ ప్రారంభించడం జరిగింది ఈ యొక్క ప్రోగ్రాం లో విద్యార్థిని విద్యార్థులు 40 స్టాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది అనేక రకములైనటువంటి ఆరోగ్యానికి మంచి చేసే అనేక వంటకాలను తయారుచేసి విద్యార్థులందరూ స్టాల్లో పెట్టడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని వీక్షించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు రావడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం ద్వారా ఆరోగ్యానికి మంచిగా ఉండే ఆహార పదార్థాలు ఏమిటి అన్నది తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహణలో పాఠశాల ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్ హరీష్ అనిల్ రవికుమార్ ఫరూక్ రామకృష్ణ పద్మ మానస శశికళ తేజ ప్రవళిక సల్మా పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది



# పలుపాఠశాలల్లో విద్యార్థుల స్వయం పాలన దినోత్సవం




## -ముఖ్య అతిథిగా ఎంఈఓ బచ్చలి సత్తయ్య

అక్షర విజేత కుకునూరు పల్లి

మండల కేంద్రంలోని కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హారిక,ఎం ఈ ఓఅవంతి,డి ఈ ఓ గా. లోకేష్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య మాట్లాడుతూవిద్యార్థులు ప్రాథమిక స్థాయినుండే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం, సంభాషణ, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు శ ఇందిర ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, స్వరూప రాణి,



రామచంద్రం, శంకరయ్య,నాగరాణి , ప్రియ లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, బహుమతులు అందజేశారు.అలాగే మండలంలోని లకుడారం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు స్వయం పాలన దినోత్సం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంఇఓ సత్తయ్య పాల్గొని విద్యార్థులను అభినందించారు.హెచ్ ఎం గా సందీప్,డీఈఓ జస్విక, ఎంఇఓ కృష్ణవేణి వ్యవహించారు.ప్రధానోపాధ్యాయులు ముక్తేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,సదానందం వేణుగోపాల్ లు పర్యవేక్షించి బహుమతులు అందచేశారు.కొండపాక మండలం దమ్మక్క పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా వెళికట్టే నక్షత్ర, ఎంఈఓ గా తోకల దిలీప్, ప్రధానోపాధ్యాయులుగా సాహిత్య ఉపాధ్యాయులుగా ప్రవర్ధిని, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను ఉపాధ్యాయులుగా పిఈటీ గా వంశీ, సహాయకుడు గా రిషిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పెద్ది విఠల్ పాల్గొని విద్య ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నర్రా రామచంద్రారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# పసివాడి కోసం స్పందించిన బుయ్యని దంపతులు

## - మాస్టర్ వశిష్ట చికిత్సకు రూ.50వేల ఆర్థిక సాయం

## - అందజేసిన ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ సరళా రెడ్డి దంపతులు



అక్షర విజేత, తాండూరు



కాలేయ వ్యాధితో బాధపడుతున్న పసివాడి కోసం మానవతా దృక్పథంతో మానవసేవే మాధవసేవ అనే నినాదాన్ని గుర్తుచేసే విధంగా తాండూరుకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఎండీ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు స్పందించారు. బాలుడు చికిత్స కోసం రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే%ౌ% యాలాల మండలం సంగెం గ్రామానికి చెందిన శివకుమార్, భానుప్రియ దంపతుల కుమారుడు వశిష్ఠ (9నెలలు), అరుదైన కాలేయా వ్యాధి(బైలేరియా అట్రేసై)తో బాధడుతున్నాడు. వ్యాధి నుంచి బాలుడిని కాపాడుకోవాలంటే కాలేయ మార్పిడి చేయాలని వైద్యులు నిర్ధారించారు. బాలుడుకు కాలేయాన్ని అందించేందుకు తండ్రి శివకుమార్ ముందుకు వచ్చారు. చెన్నైలోని ఓ ఆసుపత్రిలో నిర్వహించే చికిత్సకు రూ. 22లక్షలు ఖర్చు అవుతోంది. పేదరికంలో ఉన్న దంపతులు అంతమొత్తంలో ఖర్చు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం విషయం తెలుసుకున్న ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఎండీ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి దంపతులు తండ్రి శివకుమార్ కు రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పెద్దలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, నాయకులు స్పందించి పసివాడి వైద్యం కోసం తోచినసాయం అందించాలి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులు అందించిన సాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు రొంపల్లి సంతోష్ కుమార్, జోషి వికాస్, విద్యావేత్త పర్యాద రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ట్రైబల్ జర్నలిస్ట్ సభ్యులకు శిక్షణ విషయంలో సహకరిస్తాం: ఐ టి డి ఏ పి ఓ చిత్రా మిశ్రా



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ట్రైబల్ జర్నలిస్టులకు ట్రైనింగ్ ఇవ్వడానికి ఐటిడిఎ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ఎటునాగారం పిఓ చిత్రమిశ్రా అన్నారు. నూతనంగా ములుగు జిల్లాలో ఏర్పడిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో, శుక్రవారం ఐ టి డి ఏ లో పిఓ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన ఆమె, జిల్లాల యూనియన్ అసోసియేషన్ సభ్యులు డిపిఆర్ఓ తో సమన్వయంగా మెలుగుతూ ప్రణాళికను సిద్ధం చేసి అందిస్తే తదనగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా జిల్లాల కలెక్టర్ల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతోపాటు ఐటీడీఏ తరఫున జర్నలిస్టుల కు అందించే ప్రోత్సాహకాల విషయంలో బైలా ప్రకారం నడుచుకుంటామని, నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వై జంక్షన్ సమీపంలోని బిఆర్ గార్డెన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకట్, బానోత్ వెంకన్న మాట్లాడుతూ, ఈనెల 14వ తేదీ వరకు సభ్యత్వాల నమోదు ప్రక్రియను పూర్తి చేసినట్లయితే భీమా కంపెనీ తో మాట్లాడి, ఐదు లక్షల ప్రమాద బీమా సభ్యులకు అందేలా ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ట్రైబల్ జర్నలిస్టులకు సమస్య వచ్చినట్లయితే వెంటనే సమాచారం అందించాలని, సంబంధిత సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ట్రైబల్ జర్నలిస్టులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కమిటీ, నాయకులు జిల్లా గౌరవాధ్యక్షులు, భూక్య సునీల్,






జిల్లా ప్రధాన కార్యదర్శి,కుచ్చంటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు, పూనెం, ప్రతాప్, కోశాధికారి తుర్స, చంటి, వర్కింగ్ ప్రెసిడెంట్, సుధాకర్, ఏటునాగారం డివిజన్ కమిటీ అధ్యక్షుడు రవీంద్రనాథ్, కార్యదర్శి శివలింగ ప్రసాద్, కేతిరి బిక్షపతి, బానోత్ యోగి, లక్ష్మీనారాయణ రావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన అధికారులు.

## -రైతులకు పలు సూచనలు.

అక్షర విజేత బోనకల్ :




మండల పరిధిలోని ముష్టికుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామాల పరిధిలోని చివరి ఆయుకట్టు లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలను శుక్రవారం మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, ఇరిగేషన్ ఏ. ఇ ఏడుకొండలు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు పలు సూచనలు చేశారు. చివరి భూములలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని రైతులు అవసరం మేరకే నీటి తడి ని పెట్టుకోవాలని, పంట దిగుబడి కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అదనంగా రెండు రోజులు సాగునీటి సరఫరా కోసం రైతులు చేసిన విజ్ఞప్తిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నీటి సరఫరా జరిగేలాగా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ త్రివేణి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు.

అక్షర విజేత కూసుమంచి



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో తన కార్యాలయంలో అతను సందర్శిస్తూచి,సంబోధించారు పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యింది.ఎన్నికల సందర్భంగా మేము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం... మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తాం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్ళను ఇచ్చే కార్యక్రమం మరో వారంలో మొదలవుతుంది అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది,వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది,ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటాం, ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టి ఎస్ ఎస్ పి అసిస్టెంట్ కమాండెంట్ మృతి

### -డ్రైవర్ కు తీవ్ర గాయాలు





అక్షర విజేత కొండపాక

కొండపాక మండలం కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న కిస్టాపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టి ఎస్ ఎస్ పి అసిస్టెంట్ కమాండెంట్ జవహర్ లాల్ మృతి చెందగా కార్ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.టి ఎస్ ఎస్ పి అసిస్టెంట్ కమాండెంట్ జవహర్ లాల్ ఇన్నోవా కారులో కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు వెళ్తుండగా కారు అదుపుతప్పి చిన్న కిష్టాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఇనుప బోర్డుకు ఢీ కొట్టింది .దాంతో కారులో ఉన్న జవహర్లాల్ తోపాటు కారు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి .వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆర్ వి ఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ జవహర్ లాల్ మృతి చెందాడు . కుకునూరు పల్లి ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ



అక్షర విజేత తిరుమలాయపాలెం

డప్పు మహా ప్రదర్శన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు సభ ఎస్సీ వర్గీకరణ చేసే వరకు అప్రమత్తంగా ఉందాం అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి అన్ని విషయాలను వివరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ ఆధ్వర్యంలో మహా ర్యాలీ.... కొనసాగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి చింతిరాల నాగభూషణం మాదిగ మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11% రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఎ బి సి డి లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎమ్మెల్యే లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు కొమ్ము రమేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము భూపాలం గొర్రెపాటి దర్గయ్య మల్లన్న గుగ్గిళ్ళ శేఖర్ గుగ్గిళ్ళ గోపి కన్న కంటి నాగయ్య ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల , మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రైస్ మిల్ యజమాని పై కేసు నమోదు

### -628 మెట్రిక్ టన్నుల బియ్యం పక్కదారి మళ్లింపు.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



మల్లంపల్లి మండలం, రామచంద్రాపురం గ్రామంలోని, ఉమా బిన్ని రైస్ మిల్ వారు 2023 - 24 ఖరీఫ్, రబీ కాలానికి సంబంధించిన సుమారు 604, 628 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉన్నది. ఇట్టి విషయమై జిల్లా పౌరసరఫరాధికారి బి.రాంపతి, డిప్యూటీ తహసిల్దార్ (పౌ.స) నితీష్, రామ్ చందర్ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ , జిల్లా రైస్ రైస్ మిల్లర్ సంఘం ప్రతినిధుల తో సంయుక్తంగా కలిసి ఉమా బిన్ని రైస్ మిల్ ని తనిఖీ చేయగా, సుమారు రూ. 2,16,98,407/- విలువ గల ధాన్యాన్ని రైస్ మిల్లు వారు పక్కదారు పట్టించినట్టు గుర్తించినారు. కావున అధికారులు ఇట్టి మిల్లును పంచుల సమక్షంలో సీజ్ చేసి, అట్టి మిల్లు యజమాని అయిన భుఖ్య ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు చేయించినారు.

## అంగరంగ వైభవంగా వకుళా మాత కళ్యాణ మండప ప్రారంభోత్సవం





అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్థానిక దాత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మల దంపతులు చే నూతనంగా నిర్మించిన వకుళా మాత స్టేడియం( శ్రీవారి కల్యాణ మండపం)శిఖర ప్రతిష్ట శనివారం మంత్రులు ఆహ్వానితులు ఆలయ వేద పండితులు ఈవో కొత్తూరు జగన్మోహన్రావు సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ముందుగా దాతలు తుళ్లూరు కోటేశ్వరావు నిర్మల దంపతులు,కుమార్తె అల్లుడు కళ్యాణ మండపంలో కూర్చొని క్రతువును నిరసించారు.దేవాదాయ సహాయ కమిషనర్ ఖమ్మం ఎం వీరస్వామి,దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు స్వామి వారికి పట్టు వస్త్రముల సమర్పించారు.ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు వేమిరెడ్డిసుధాకర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు, తెలుగుదేశం నాయకులు దోమందులసామేలు, టిఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజు, తొలుత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు.కార్యక్రమంలో నాయకులు,ఆహ్వానితులు,భక్తులు ప్రజా ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం వేలాది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు



## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

అక్షర విజేత కుసుమంచి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రివర్గంలో ఇద్దరి మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలి.





### -ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ,

### - ఎమ్మెస్ పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు. మడిపెల్లి శ్యాంబాబు మాదిగ.



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో, శాంతియుత డప్పుల మహాకళ ప్రదర్శనను ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమం జిల్లా ఆసుపత్రి నుంచి, బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు జరగగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,ఎంఎస్పీ పార్టీ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ, ఎంఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శాంబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ పై సంయుక్త పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంగా పంపించిన శమీమక్తర్ రిపోర్టును పునర్ సమీక్షించు కోవాలని, శాస్త్రీయ బద్ధంగా ఎస్సీ వర్గీకరణ జనాభా దామాషిక ప్రకారము ఎస్సీలను ఏబీ సి డి గా విభజిస్తేనే సామాజిక న్యాయం దక్కుతుందని, అట్టడుగు వర్గాల్లో ఉన్న ఉప కులాలకు న్యాయం దక్కుతుందని, 15 లక్షల జనాభా ఉన్నవారికి ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే 32 లక్షల పైచిలుకు జనాభా ఉన్నటువంటి వారికి తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించడం అనేది సామాజిక న్యాయం పేరుతో అణిచి వేస్తున్నట్టుగా దారి తీస్తుందని, ఎస్సీలను ఏబిసిడిలుగా నాలుగు విభాగాలుగా వర్గీకరించి 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని భావిస్తునామన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీలో అత్యధిక జనాభా గలిగినటువంటి మాదిగలకు రెండు మంత్రి పదవులు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పైన శాస్త్రీయబద్ధంగా సామాజిక న్యాయం అట్టడుగు వర్గంలో ఉన్న జాతికి న్యాయం జరిగేలా విభజించి జనాభా దామాశిక ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఎంఎస్పి పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి కడప శ్యామ్ మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల సాంబశివరావు మాదిగ, ఎమ్మెస్సీ పార్టీ జిల్లా నాయకులు ఏంపెల్లి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు రొంటాల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ, ఎంఎస్పి పార్టీ ములుగు మండల అధ్యక్షుడు దూడపాక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు ఏంపెల్లి జాషు మాదిగ, నరేష్ మాదిగ, ములుగు, వెంకటాపురం మండల అధ్యక్షుడు రమేష్ మాదిగ, తోకల శివ మాదిగ, చెన్న మల్లయ్య మాదిగ,వాజేడు రాజు మాదిగ, 9 మండలాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం.








## -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు. విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. ఆడ, మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ, పురుషులిద్దరు ఒక బండికి జోడేద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అబ్బాయిలను, అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా ప్రభుత్వరంగంలో ఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరాని తెలిపారు.

# ఆమె చనిపోయింది ఇప్పుడు ఎవ్వరికీ గుర్తు లేదు అప్పుడు ఎవ్వరూ గుర్తు చేసుకోలేదు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ఒక మహిళపై అత్యాచారం చేసి ఆపై రంపపు యంత్రాన్ని ఉపయోగించి రెండు భాగాలుగా కోసిన సంఘటన గురించి మీరు విన్నారా? అంతేకాదు.. ఆమె ప్రైవేట్ భాగాలను కోసి, ఆమె రొమ్ములను రెండు భాగాలుగా చేసి, ఆమె నుదిటిని రెండు భాగాలుగా నరికిన ఘటన మీరు విన్నారా??ఆ మహిళ పేరు గిరిజా టిక్కు. కాశ్మీర్‌లోని బండిపోరాలో 25 ఏళ్ల మహిళా ఉపాధ్యాయురాలు. 1990లో ఉగ్రవాదం పెరిగినప్పుడు ఆమె బండిపోరాను విడిచిపెట్టింది కానీ తన వస్తువులను తీసుకెళ్లలేకపోయింది. ఒకరోజు ఎవరో ఆమెకు అక్కడ పరిస్థితి సాధారణంగానే ఉందని చెప్పడంతో తన వస్తువులను తీసుకురావడానికి బండిపోరాకు వెళ్ళింది. కానీ అక్కడి నుండి తిరిగి రాలేకపోయింది. తన వస్తువులను తీసుకోవడానికి వెళ్ళిన ఒక ఉపాధ్యాయురాలిపై ఆ గుంపు అత్యాచారం చేసింది. ఈ దేశంలో అత్యాచారం పెద్ద సంఘటన కాదు.ఇది జరుగుతూనే ఉంటుంది... అబ్బాయిలు తప్పులు చేస్తారని ములాయం చెప్పడం మీరు వినే ఉంటారు. కానీ అత్యాచారం తర్వాత జరిగింది చాలా దారుణం మరియు మొత్తం మానవ చరిత్రపై ఒక మరక. అత్యాచారం తర్వాత, ఆమె ప్రైవేట్ భాగాలు కోసి శరీరాన్ని రెండు భాగాలుగా నరికి రోడ్డు పక్కన పడేశారు... అయినా ఇంత పెద్ద సంఘటన వార్తాపత్రికల మొదటి పేజీలో చోటు దక్కించుకోలేకపోయింది. దేశ ప్రజలకు దీని గురించి ఎటువంటి వార్తలు రాలేదు. కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించలేదు... సమావేశం నిర్వహించలేదు... ఎందుకు?

**కాశ్మీర్ స్వేచ్ఛ పేరుతో ఒక హిందూ మహిళతో అలాంటి ప్రవర్తన మరచిపోగలమా? కానీ అది జరిగింది.**

ఈ సంఘటన 1990 జూన్ 25న జరిగిందని ఇక్కడ గమనించాలి, ఆ సమయంలో వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా మరియు ముఫ్తీ మొహమ్మద్ సయీద్ ఆయన హెూంమంత్రిగా

1990 జనవరి 19న, కాశ్మీర్‌లోని మసీదుల నుండి హిందువులు అవిశ్వాసులని మరియు వారు కాశ్మీర్‌ను విడిచిపెట్టాలి లేదా ఇస్లాంను స్వీకరించాలి లేదా చంపబడాలి అని మరియు మొదటి ఎంపికను ఎంచుకునే వారు తమ మహిళలను వదిలివేయాలని ప్రకటించినప్పుడు గిరిజా టిక్కు వార్త మీకు ఎందుకు చేరలేదనేదే ప్రశ్న? ఇటీవల ఒక వ్యక్తిపై దాడి జరిగినప్పుడు, భారతదేశం మొత్తం కదిలింది. అతని ప్రాణాలను కాపాడటానికి బలగాలు అతన్ని జీపు ముందు కూర్చోబెట్టి తిప్పికొట్టాయి. దీనిపై విస్తృతంగా చర్చించబడింది మరియు అతని మానవ హక్కులపై తీవ్ర ఆందోళన వ్యక్తమైంది.

**మరి, గిరిజా టిక్కు మానవ హక్కులకు ఏమైంది?**

కాంగ్రెస్ పూర్తిగా కళంకితమైన పేరు ప్రఖ్యాతులతో



పాలించింది. కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు అప్పగించడానికి కాంగ్రెస్ కుట్ర పన్నింది. కాశ్మీర్ నుండి హిందువుల వలస ఫలితంగా గిరిజా టిక్కును దుర్మార్గులు సామూహిక అత్యాచారం చేసి రెండు ముక్కలుగా నరికివేశారు!

**- విషాద జ్ఞాపకం**

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో న్యూ వ్యవసాయ మార్కెట్ నందు అడ్వకేసీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ బోడ నరసయ్య అవగాహన కల్పించి మాట్లాడారు. సంపూర్ణ సురక్ష కేంద్రం చేస్తున్నటువంటి కార్యక్రమాలను, సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశం ఎవరైతే హెచ్ఐ బారిన పడే అవకాశాలు ఉన్నటువంటి వారు ఉన్నారో వారిని హెచ్ఐ బారిన పడకుండా నెగిటివ్ గా ఉంచడమే సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ హెచ్, నరేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు గుర్తించినటువంటి రిస్క్ క్లయింట్ ని,అలాగే సిఫిలిస్,టిబి,ప్రేప్ , పెప్ గురించి వివరించారు.

**హెల్ప్ లైన్ -నెంబర్ -1097,**
**అలాగే హెచ్ఐవి /ఎయిడ్స్,**

ఆక్ట్- 2017 గురించి అవగాహన కల్పించారు. ఎట్ రిస్క్ క్లైంట్లను సిఫిలిస్ పాజిటివ్ గుర్తించినట్లయితే వారి యొక్క స్థితి తెలిసి వెంటనే రూమ్ నెంబర్ -16 ఐసీటీసీ కి పంపినట్లైతే సంపూర్ణ సురక్ష కేంద్రంలో మీరు నమోదు చేపించడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితులు వారి స్థితి గురించి సరైన మానసిక ఆరోగ్య పరమైన కౌన్సిలింగ్ నిర్వహించి వారిని హెచ్ఐవి బారిన పడకుండా ఉంచటానికి వారు సహకరిస్తారని తెలిపారు. గ్రామస్థాయిలో పరీక్షలు నిర్వహించి వారు పాజిటివ్ గా ఉన్నట్లయితే ఐసీటీసీ సెంటర్ కు పంపించి ఏఆర్టి సెంటర్లో లింకు చేయాలని,నెగిటివ్ గా ఉన్నట్లయితే వారిని సంపూర్ణ సురక్ష కేంద్రంలో చేర్పించాలన్నారు. జిల్లాలో అన్ని




రకాల సుఖ లైంగిక వ్యాధులకు సంబంధించినటువంటి ఏ కేసునైనా సంపూర్ణ సురక్ష కేంద్రానికి తక్షణమే లింకు చేయాలని తెలిపారు. డాక్టర్ రమ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ పరీక్షలు చేసుకునే విదంగా అవగాహన కల్పించాలని తెలిపారు, డాక్టర్. ప్రవంతి సైకియాట్రిస్ట్ మాట్లాడుతూ నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సంస్థ సూచన మేరకు 2030 నాటికీ హెచ్ఐవి వ్యాప్తి పూర్తిగా నియంత్రించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో డిఎం వో నాగేంద్ర శర్మ జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ రత్నం సంతోష్ కుమార్, ఉన్నత శ్రేణి కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ సూర్యాపేట డాక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు తాళాలు వేసిన గ్రామస్తులు





**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం గుమ్మడిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ 1 టీచర్ నిర్మల కుమారి అంగన్వాడి సెంటర్ 2 టీచర్ తాటి లక్ష్మి సెంటర్లకుతాళాలు వేసిన గ్రామస్తులు వివరాల్లోకి వెళితే,గ్రామస్తులు పొట్ట సత్యం మాట్లాడుతూ, అంగన్వాడి సెంటర్ నందు టీచర్స్ పిల్లలకు, గర్భిణీలకు బారింతలకు ఫీడింగ్ సరిగా అందడం లేదని బియ్యం, నూనె, కోడిగుడ్లు అమ్ముకుంటున్నారని. గతంలో చాలాసార్లు జరిగిందని. సిడిపిఓ కి కూడా చెప్పడం జరిగింది. అయినా కూడా వీరిలో మార్పు రాలేదు గర్భిణీలు, బాలింతలు, పిల్లలు సరిగా రాకపోయినా వారి రిజిస్టర్లో వచ్చినట్టుగా రాసుకొని రికార్డు చూపించి సరిగా ఉన్నాయని చెప్పడం కోసమెరుపు

సిడిపిఓని వివరణ కోరగా వారి మీద చర్య తీసుకుంటానని చెప్పారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిమ్మడ బోయిన వెంకటేశ్వరరావు, సాధన రాజారావు, దేరంగుల సంతోష్, తుమ్మల నాగేశ్వరరావు, సాయల వీరబాబు, కొప్పుల చెన్నారెడ్డి, పదిలం సత్తిబాబు, దేరంగుల రాంబాబు, ముత్యాలు, వెంకయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ క్రీడాకారులకు టీ షర్టు అందజేసిన ములుగు జిల్లా అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

హైదరాబాద్ లో ఈ నెల 8వ తేది న జరుగనున్న సైక్లింగ్ రాష్ట్రస్థాయి క్రీడలకు ములుగు జిల్లా నుంచి వెళ్తున్న 24 మంది సైక్లింగ్ క్రీడాకారుల కు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ రూ 10,000 వేల విలువ చేసే టీ షర్టులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ,రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ములుగు జిల్లా సైకిల్ క్రీడాకారులకు ఆయన సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన ములుగు జిల్లా క్రీడాకారులకు తన వంతుగా సైక్లింగ్ పోటీలకు ఉపయోగించే సైకిల్ ను బహుమతిగా అందించ నున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డి వైస్ ఓ తుల రవీందర్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎలగందుల మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## యుపిఎస్ మల్లన్న పాలెం ప్రైమరీ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు



**అక్షర విజేత ముదిగొండ :-**

మల్లన్నపాలెం గ్రామంలోని యుపిఎస్ ప్రైమరీ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ రమణయ్య, రిటైర్డ్ హెచ్ఎం స్వచ్ఛంద సంస్థ ట్రస్ట్ చైర్మన్ పుల్లయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోనంగి నాగమణి గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ చిలకల విజేత రామకృష్ణ, మాజీ వైస్ సర్పంచ్ షేక్ రహీంతుల్లా చిరుమరి స్కూల్ హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు నాజర్, మాదాపురం హెచ్ఎం వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారావు, అంగన్వాడి స్కూల్ టీచర్ జహీర్ నిషా బేగం, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి విద్యార్థినీలు, పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారులి..



# రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన మహనీయుల ముసుగు తొలగించేది లేదా



అక్షర విజేత ,రాయికల్:

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల పరిధిలో ఎన్నికల ప్రవర్తన (ఎలక్షన్ కోడ్) నియమావళిని కేంద్ర ఎన్నికల సంఘం ఎత్తివేసింది రాయికల్ మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గ్రహానికి ఎన్నికల నియమావళి కోడ్ వల్ల వేసిన ముసుగును సంబంధిత ప్రభుత్వ అధికారులు తొలగించడంలో విఫలమయ్యారని జనంవాపోతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో మహనీయుల పై ఉన్న విలువలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు

# బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి సస్పెండ్.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డిని కలెక్టర్ ఆదర్శ్ సురభి విధుల నుంచి సస్పెండ్ చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం మరియు ఇతర ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రాథమిక విచారణ జరిపి, ఆరోపణలు వాస్తవమని తేలడంతో శుక్రవారం బీరం సుబ్బారెడ్డిపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ప్రస్తుతం బీరం సుబ్బారెడ్డి నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ శాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖల పూర్తి అదనపు బాధ్యతలను డిఆర్డిఓ ఉమాదేవికి అప్పగించారు.

# రోహిత్ నిర్ణయం కోసం వేచి చూస్తున్న బీసీసీఐ..



హైదరాబాద్: గత కొంతకాలంగా టీమిండియా సారథి రోహిత్ శర్మ స్థాయికి తగిన ఆటతీరు కనబర్చడంలో విఫలమవుతున్నాడు. నిలకడలేమితో కొన్నిసార్లు జట్టుకు భారంగా మారుతున్నాడు. ఇటీవల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియాకు రోహిత్ శర్మే కెప్టెన్ అయినప్పటికీ%ొ% చివరి టెస్టులో అతడ్నే పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ రోహిత్ శర్మ నుంచి భారీ ఇన్నింగ్స్ లు రావడం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే పరిస్థితి%ొ%! దాంతో, ఈ మెగా టోర్నీ ముగిశాక హిట్ మ్యాన్ నుంచి కెరీర్ కు సంబంధించి కీలక ప్రకటన వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఆసీస్ లెజెండ్ స్టీవ్ స్మిత్, బంగ్లాదేశ్ సీనియర్ వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ ముష్ఫికర్ రహీమ్ వన్డే క్రికెట్ కు గుడ్ బై చెప్పగా%ొ% ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జోస్ బట్లర్ కెప్టెన్సీ వదులుకున్నాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ కూడా ఏదైనా నిర్ణయం తీసుకుంటాడేమోనని బీసీసీఐ ఎదురుచూస్తోంది. మార్చి 9న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ జరగనుండగా%ొ% ఈ అంతిమ సమరంలో టీమిండియా, న్యూజిలాండ్ తలపడున్నాయి. ఈ మ్యాచ్ తర్వాత రోహిత్ శర్మ నుంచి ప్రకటన వచ్చే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తే%ొ% అతడి వారసుడ్ని వెదికే పనిలో బీసీసీఐ నిమగ్నమవుతుంది.





# మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి









-మహిళలు ఓర్పు, సహనం, దయ, క్రమశిక్షణలకు ప్రతిక...

-మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడాలి...

-అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలలో

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళమణులకు, జిల్లా మహిళా అధికారులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారని వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక , వ్యాపార రంగాలలో, కళలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని ఇలాగే అన్ని రంగాల్లో ముందుండి జిల్లాను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కలెక్టర్ కోరారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని అలాగే రాజ్యాంగంలో కూడ మహిళలకు ఫండమెంటల్ రూల్స్, మహిళల హక్కులు చట్టాలు రూపొందించి మహిళలకు సముచిత స్థానం కల్పించారు. అలాగే ప్రభుత్వాలు కూడా మహిళలకు డ్వాక్రా రుణాలు, మహిళా శక్తి కాంటీన్స్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వితంతు పింఛన్లు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు, ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాలు ప్రారంభించిదని కలెక్టర్ అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు , వరకట్న వేధింపుల పై మహిళలకు ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్స్, సఖి కేంద్రాలను ఏర్పాటు చేయనైనదని, ఆడ పిల్లలకు చదువుకొనుటకు మోడల్ స్కూల్స్, కేజీ వి బి స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనైనదని, ఉద్యోగం చేయు మహిళలకు వర్కింగ్ ఉమెన్ హాస్టల్ హాస్టల్స్ ఉన్నాయని ఉద్యోగం చేయు మహిళలకు మెటర్నిటీ సెలవులు కల్పించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మంచి ఆలోచన వలన మంచి మాటలు, మంచి నడవడిక, మంచి వ్యక్తిత్వం, మంచి గుణం, మంచి చర్యలు ఉంటాయని దీనిని అందరూ అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.నేటి మహిళా దినోత్సవం థీమ్ "మహిళలకి అలాగే బాలికలందరికి హక్కులు, సమానత్వం, సాధికారిత"ను సాధించుటకు థీమ్ పై ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్ పై జిల్లా కలెక్టర్, అధికారులు సంతకం చేశారు.తదుపరి మహిళా అధికారులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే మహిళలకి నిర్వహించిన ఆటలపోటీలలో గెలిచిన సిబ్బందికి బహుమతులు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి శాఖ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి కే లత, పి డి మెప్మా అధికారిని వై. రేణుక దేవి, టౌన్ ప్లానింగ్ అధికారిని వి .మాధవి, జిల్లా లీగల్ కౌన్సిల్ అడ్వకేట్ వాణి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కే. మాధవి, జిల్లా వైద్యాధికారి కోటాచలం తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గాన్నిఅభివృద్ధి చేయడమే నా లక్ష్యం ఎమ్మెల్యే జారే





-అశ్వారావుపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,

అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పాతరెడ్డిగూడెం గ్రామపంచాయతీని రాష్ట్ర ప్రభుత్వం మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి ఒకే విడతలో అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చటానికి ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తున్న తరుణంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతులమీదుగా శంకుస్థాపన చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్. హౌసింగ్ ఈఈ సుబ్రహ్మణ్యం. పలుశాఖల అధికారులు కాంగ్రెస్ మండలనాయకులు. తుమ్మ రాంబాబు. సుంకవల్లి వీరభద్రరావు. జూపల్లి ప్రమోద్. పణి.మిండహరిబాబు సున్నం రామ లక్ష్మయ్య.గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్ హైస్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా కేంద్రంలోని, బాలాజీ హైస్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. కవిత అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలకు, ములుగు ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర్ రావు హాజరై మాట్లాడుతూ.. ప్రతీ విషయంలోనూ పురుషులతో సమానంగా మహిళలు ముందుకు దూసుకెళ్తు న్నారనీ,అన్ని రంగాలలో విజయం సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఆట పాటలలో గెలుపొందిన పెరెంట్స్ మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, పేరెంట్స్ , మహిళలు పాల్గొన్నారు.





